కే. వి. శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీరు (సివిల్).

ఫోన్: 32098. తంతి: "HYDRAULI CS

దేశ రక్షణ

దేశాభివృద్ధి

రెండూ రెండు యుద్ధాంగాలు

దేశ రక్షణకృషికి మరింత బలాన్ని చేకూర్చడానికి ప్రతిగ్రామానికీ ఒక వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించడానికి నడుం తీసుకొనబడింది.

ప్రభుత్వవిధానాన్ని సమన్వయ పరచడానికీ, వ్యవసాయోత్పత్తులను అధికము చేయడానికి అనువుగా ఉన్నత స్థాయిలో కేంద్ర వ్యవసాయోత్పత్తిమండలి స్థాపించబడింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దేశ రక్షణావసరాలకు తోడ్పడే విధముగా వ్యవసాయోత్పత్తులను పెంచడానికీ, అతిముఖ్యమైన వాటిని మూలమే దిగుమతి చేసుకొనడానికీ, తద్వారా విదేశ మారక ద్రవ్యాన్ని కూడ పెంచడానికీ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మనోవాక్కాయ కర్మల వ్యవసాయోత్పత్తులను పెంచడానికి,ఆమలు జరిపే కార్యక్రమాలలో తాయరెక్తులా పాల్గొనండి

ప్రణాళికలతో ముందుకు సాగిపోదాము

దేశ రక్షణ కృషికి ఇతోధికముగా తోడ్పడండి

DA 63/509

సిండికేట్ బ్యాంకు

39 యేండ్ల అభివృద్ధిలో

చెల్లించిన మూలధనము	:	రు 90 లక్షలు
రిజర్వు నిధులు	:	రు. 75 లక్షలు
డిపాజిట్లు	:	రు. 45 కోట్లు మించి
వ్యాపారపు నిధులు	:	రు. 57 కోట్లు మించి
కార్యాలయముల సంఖ్య	:	190

మా సేవలు:

* పిగ్మీ * క్యూములేటివ్ * ఇన్‌వెస్టర్స్ ఏజన్సీ పిడేసీ మార్కెటు * ఎగ్జిమ్‌బాంక్ & ఎస్టి సర్వీస్ హార్మికమైన ఆర్థిక సహాయము * ఆర్థిక పరిశోధనలు & అప్పుల పత్రములు * ప్రత్యేక వ్యక్తిగత ఋణములు – విదేశపు విద్యలకు, వృత్తి విద్యలకు, చిన్న వ్యాపారస్తులకు * సేఫ్ డిపాజిట్ లాకర్లు * విద్యార్థులకు, ధర్మాదాయ సంస్థలకు ప్రత్యేక సదుపాయములు * కరస్పాండెంటు మరియు ఫైడెలిటీ సర్టిఫికేట్ * కొత్త బాటాల పదుదల మేనేజిమెంటు

ఇతర అన్ని విధములైన బ్యాంకింగు వ్యాపారములు

.....ప్రపంచ విస్తృత బ్యాంకింగు పనులకు

సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: మణిపాల్ (మైసూరు స్టేట్)

గంటల పంచాంగం

శ్రీ శోభకృతు సం॥ మాఘ బహుళ సప్తమి
1964 సం॥ ఫిబ్రవరి 4 మంగళవారం
సం॥ సప్తమి తె. 5-1; చిత్రా ప. 10-44; వర్జ్యం ప. 10-57 ల 6-44 కు.
బ॥ అష్టమి ఫిబ్రవరి 5 బుధవారం
బు॥ అష్టమి (పూర్తి); స్వాతి ప. 1-23; వర్జ్యం సా. 7-41 ల 9-29 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ మాఘ బహుళ సప్తమి
మంగళవారం

కేరళ వ్యవహారం

కేరళ రాష్ట్రం ఏర్పాటైనది లగాయతూ అది కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి తలనొప్పి రాష్ట్రంగానే తయారైంది. ఎప్పటికప్పుడు ఆకస్మికంగా ఏవో సమస్యలు తలఎత్తడం, అడపాదడపా అవి మంత్రి వర్గాల మార్పుకు దారితీయడం కూడా మామూలైంది. ఈ దృష్టితో చూస్తే గోటితో పోవలసిన ఒక చిన్న విషయం గొడ్డళ్లకు కూడా ఎదురు తిరిగి, ఇప్పుడొక పెద్ద దుమారం రేపుతోందంటే ఆశ్చర్యంలేదు.

ఈసారి ఈ గండ్రగోళం మొదలవుతూ డిసెంబరు 8 వ తేదీన త్రిచూర్ వద్ద కేరళ హోం మంత్రి శ్రీ చాకో కారు ప్రమాదం రూపంలో ఏర్పడింది. కారు నడుపుతుండగా సంభవించిన ప్రమాదంలోగాయపడినవారి అజ కనుక్కోకుండా తన త్రోవన తానుపోయిన శ్రీ చాకోను ఎవరూ సమర్థించలేదు. ఆయన ప్రవర్తన నిస్సందేహంగా నీతి బాహ్యం; అహంభావ పూరితం. అయితే అంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సభ్యుడు, నేరస్థుణ్ణి తానే దండించాలన్నట్లుగా, శ్రీ చాకో రాజీనామా ఇవ్వాలని పట్టుబట్టడం, శాసనసభ నుండి నిరసనసూచకంగా నిష్క్రమించడమేగాక మంత్రి రాజీనామా కోసమని శాసనసభా మందిరంవద్ద ప్రాయోపవేశ దీక్ష పూనడం సమర్థనీయం కాదు. శ్రీ చాకోపై తన కెంతటి ఆగ్రహావేశాలు కలిగినప్పటికీ, తా ముభయులూ ఒకే రాజకీయపక్షానికి చెందినవారు పార్టీ క్రమశిక్షణను పాటించడం ప్రతి సభ్యుడికీ ప్రధాన కర్తవ్యం. ఈ కారు ప్రమాద సంఘటనను పార్టీ నాయకత్వంవద్దకి తెచ్చి నిర్ణయాన్ని వారికి వదలిఉంటే బాగుండేది. అలాకాక, పార్టీతోనూ, పార్టీ నాయకత్వంతోనూ సమిష్టిగా లేకుండా తానై ప్రాయోపవేశం పూనడం, అందుకు నాయకత్వం భయపడి లొంగిరావడం – వీటివల్ల ఒక చెడు సంప్రదాయాన్ని సృష్టించినట్లైంది. రేపు ఎవరైనా ఏకారణంచేతనైనా ఒక మంత్రిపై ఇష్టం లేనట్లే, అతణ్ణి తొలగించేందుకు ఇదే పద్ధతి అనుసరించవచ్చు. అవకాశం కోసం కాచుకుని ఉండే ప్రతిపక్షాలన్నీ, ఇప్పుడు క్రమశిక్షణ ఛక్కదిరించిన కాంగ్రెస్ సభ్యుణ్ణి బలపరుస్తూ చాకోతోపాటు మొత్తం మంత్రి వర్గమే పోవాలని కోరుతున్నాయంటే వాటిని నిందించవలసిన పనిలేదు.

త్రిచూర్ సంఘటనకు బహుళ ప్రచారం లభించి, ప్రజలలో తీవ్ర నిరసన చెలరేగినప్పటికీనా, ఇటువంటి ప్రమాదం దాపురించనచ్చని ముందే పసిగట్టి, మామూలు నేరస్థుడినలె చట్టవిహితమైనచర్యలకు బద్ధుడై ఉండేట్లు శ్రీ చాకోకు సూచన చెప్పి ఉంటుంది. అలాంటి జేనీ లేకపోగా ముఖ్యమంత్రి, తదితరులు, చాకోను సెనుకవేసుకునినప్పుడ్నా రాజీ అభిప్రాయం ఏర్పడిపోయింది. వ్యవహారం ముదరడంతో ఇప్పుడు ఏంచేయాలో తెలియని స్థితిలో పడ్డారు. మంత్రివర్గం నుంచి బలవంతాన చాకోను తొలగిస్తే ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉనికే దెబ్బతిని పోతుందన్న భయమేర్పడింది; దానికితోడు మొత్తం మంత్రి వర్గం పోతేగాని తాను పోనని చాకో శఠించారు. గత్యంతరంలేక చివరకు మంత్రివర్గం రాజీనామా చేయదలచినట్లు తెలిసింది. శ్రీ చాకో చిరకాలంగా కాంగ్రెస్‌లోఉంటూ, బాధ్యతగల పదవులు నిర్వహించిన అనుభవశాలి. అయినా కాంగ్రెస్‌స్థితిగానీ, మంత్రివర్గ భవితవ్యాన్నిగాని గమనించకుండా ఈవిపత్తు ఎందుకు తెచ్చిపెట్టారో అర్థంకాదు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ ప్రస్తుతం కేరళ వ్యవహారాలను పరిశీలిస్తున్నారు. పర్యవసానం ఏమవుతుందో చెప్పలేం. కాని ఒక్క చాకోను తొలగించినా లేదా మంత్రి వర్గాన్ని మార్చివేసినా సమస్య పరిష్కారమైనట్లు కాదు. కేరళ కాంగ్రెసుకు పట్టిన జాడ్యం బాగా పాతుకుపోయింది; మంత్రివర్గం ప్రజలలోనే కాకుండా, కాంగ్రెసు పార్టీలోనే అపఖ్యాతి పాలౌతోంది. ఇదివరలో ఇద్దరు మంత్రులపై అవినీతి ఆరోపణలు రావడం, అవి శ్రీ నెహ్రూతీర్పువరకూ వెళ్లడం తెలిసినసంగతే; ఇప్పుడు చాకో ఉదంతంపై ఇంత రాద్ధాంతమవడంకూడా అసలు జాడ్యంయొక్క లక్షణమే. కొద్ది మెజారిటీతో నెగ్గిన కాంగ్రెస్ ఒడిదుడుకులు లేకుండా స్థిరంగా అధికారంలో ఉండాలంటే, ఈ జాడ్యాన్ని నిర్మూలించేందుకు అధిష్ఠానవర్గం ప్రయత్నించాలి.

రాష్ట్రంలో బ్లాకుల పునర్నిర్ణయం

నివేదిక ప్రకటనకు శ్రీ వావిలాల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్ర 2: రాష్ట్రంలోబ్లాకుల పునర్నిర్ణయం పై ఉప్పరాధికార సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

"ప్రజాభిప్రాయం తెలుసుకున్న తరువాత అవసరమని భావించిన ఏ నిర్ణయానైనా ప్రభుత్వం తీసుకోవచ్చు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకై ఉప్పరాధికార సంఘం బిడి పరను ప్రకటిస్తామని ప్రణాళికలమంత్రి వాగ్దానాలిచ్చి యిచ్చారు. కాని మంత్రి పోడికి భిన్నంగా కొన్నితుదినిర్ణయాలు తీసుకోబడుతున్నవని, బ్లాకుల పునర్నిర్ణయం జరుగుతున్నదని తెలుస్తున్నది." అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

పచ్చే నెలనుంచి మాంగనీస్‌ల ఎగుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వచ్చే నెలనుంచి అమెరికాకు ఫెర్రో మాంగనీసు, మాంగనీసు ఎగుమతులను ఖనిజాల, లోహాల వ్యాపారసంస్థ ప్రారంభించేస్తుంది. 1962 జూన్‌లో చేసుకున్న పరిటా ఒప్పందం ప్రకారం భారతదేశం అమెరికాకు 128 వేల పెద్ద టన్నుల ఫెర్రో మాంగనీసు, 3 లక్షల పెద్దటన్నుల మాంగనీసు, 6 వేల టన్నుల బెరిల్, కాంత మైకా ఎగుమతి చేయవలసివుంది.

మహారాష్ట్రతో గోవా కలపవద్దు

కొందరు నాయకుల హెచ్చరిక

బెంగళూరు, ఫిబ్రవరి 2: గోవాను మహారాష్ట్రంలో కలిపివెయ్యడం తగదని, ఆ పనిచేస్తే చాలా తీవ్రపరిణామాలు ఏర్పడగలవని స్వతంత్రపార్టీ సభలకు హాజరైన గోవా నాయకులు కొందరు హెచ్చరించారు.

వారు: శ్రీయుతులు లాంబో-డి-లయోలా, శ్రీమతి ఉర్మిండా మాస్కరెన్‌హాస్ మహారాష్ట్రలావో, మహారాష్ట్రలావోలు.

గోవా ప్రత్యేకరాష్ట్రంగా పుంజుటమే ముందిదని వీరు వాదిస్తున్నారు.

గోవాలో మహారాష్ట్రీయ జనసంఖ్య మొత్తం ఆ ప్రాంతం జనసంఖ్యలో 3 శాతంగూడా లేదని, కొంకణి జనాభా ఎక్కువ అని వీరు అంటున్నారు.

కాశ్మీర్ వ్యవహారాల్లో కేంద్రప్రభుత్వ జోక్యం

నిమగ్నించలేదని బహిష్కరణ

శ్రీనగర్, ఫిబ్రవరి 2: కాశ్మీర్‌లో యిప్పుడున్న పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పార్లమెంటు తాను నిమగ్నించనని కాశ్మీర్ శాసనసభ ప్రకటనలను, పాకిస్తాన్ రేడియో ప్రసారాన్ని బహిష్కరించాలం మహమ్మద్ ఖండించారు.

జమ్మూలో జరిగిన ఒకబహిరంగ సమావేశంలో తాను ప్రసంగించిన్నట్లు రాష్ట్రీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని పక్షపాత ప్రవర్తనాలను రద్దుపరచి కేంద్రాన్ని హెచ్చరించినట్లు, ప్రచురితమైన వార్తలు, సత్యదూరమని అయన అన్నారు.

సోమాలీ ప్రధానితో చౌ మంతనాలు

యోకొహామ(సోమాలియా), ఫిబ్రవరి 2:– చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై నేడు సోమాలీ ప్రధాని మ. అబ్దిరషీద్ షర్మార్కేతో ఆఫ్రోఆసియా దేశాల సమస్యలను గురించి దాదాపు 3 గంటలపాటు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో పీకు భారత్–చైనా తగాదాను గూర్చి గూడా చర్చించారని, బాండుంగ్ పద్ధతిని ఇండో ఆఫ్రోఆసియా రాజ్యాల సభను జరిపించడం విషయమై గూడా ప్రస్తావించారని అభిజ్ఞులు చెబుతున్నారు.

ఈ సమావేశంలో శ్రీ చౌ ఎన్ లై చాలా సేపు మాట్లాడారని, అంతర్జాతీయ సమస్యపట్ల చైనా వైఖరితెలియజేశారని వర్ణించారని చెనాపీద ఇతరదేశాలు చేస్తున్న ఆరోపణలను పూర్తిచేయడం చెయ్యడంకోసం అయన ఈ సందర్భంలో గట్టిప్రయత్నం చేశారని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో సోమాలీ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్లాహి ఇస్సామహ్మాద్ గూడా పాల్గొన్నారు.

రాజకీయ నినాదాలున్న కరెన్సీనోట్లు చెల్లకుండాబిల్లు

న్యూఢిల్లీ, జనవరి 31: కరెన్సీ నోట్ల మీద రాజకీయమైన గుర్తులు నినాదాలు వ్రాయకుండా నిరోధించే ఒక చట్టాన్ని ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

అలాంటి వ్రాతలున్న కరెన్సీనోట్లు యింకా యితరవాటిలో చెల్లకుండాపోవచ్చు. ఈవర్షంలో ఒక బిల్లును పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని భావిస్తున్నారు.

పశ్చిమపాకిస్తాన్ వార్తాపత్రికల సమ్మె

కరాచీ, ఫిబ్రవరి 1: నేడు పశ్చిమపాకిస్తాన్‌లో ఉదయపు వార్తాపత్రికలే వెలువడలేదు. ధరల పెరుగుదలకు, కొల్లా (తూర్పు పాకిస్తాన్)నుండి వస్తున్న పాకిస్తాన్ న్యూస్ ప్రింటు నాణ్యత లక్కువగా ఉన్నందుకు నిరసనరేరుపజేస్తూ సమ్మె చేయవలసిందిగా లాహోర్ పాకిస్తాన్ వార్తాపత్రికల సంఘం పిలుపు యిచ్చింది. ఆ పిలుపును పురస్కరించుకుని వార్తాపత్రికలు నిన్న సమ్మెజేశాయి.

విమాన బలాధికార కేంద్రం కార్యాలయం

నాగపూర్, ఫిబ్రవరి 2: విమాన బలాధికార వర్గం కేంద్రం ప్రధాన కార్యాలయాలకు రక్షణమంత్రి శ్రీ చవన్ నేడు శంకుస్థాపన చేశారు. కాన్పూర్‌నుంచి ఈ మధ్యనే ఈ కేంద్రం ఇప్పటికి మార్చబడింది.

పెల్కో కార్మికుల సమ్మె విరమణ

జంషెడ్‌పూర్, ఫిబ్రవరి 1: పెల్కో కంపెనీ ఫౌండ్రీ విభాగం కార్మికులు తొమ్మిదిరోజులసమ్మె నిన్న అర్ధరాత్రి విరమించబడింది. బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే జోక్యం కలిగించుకుని సమ్మెను విరమింపజేశారు.

కార్మికులు, యజమానులమధ్య ఉన్న వివాదాంశాల నన్నిటిని పరిష్కరించడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు కార్మికసమాఖ్య నర్మాలద్వారా తెల్పడైంది.

అవినీతి నిర్మూలనకు నైతిక వాతావరణం

ముఖ్యమని శ్రీనివాసరావు భావం

పాలకొల్లు, ఫిబ్రవరి 1: పాలకులు, ప్రజలు గూడా, దేశంలో ఒకవిధమైన నైతిక వాతావరణాన్ని సృష్టిస్తే తప్ప అధికార దుర్వినియోగాన్ని, అవినీతిని తొలగించటంకష్టమని కేంద్ర సహకార సంఘం కమిషనరుగా నియుక్తులైన శ్రీ శ్రీనివాసరావు చెప్పారు.

అలాంటి వాతావరణం లేకుండా దీనికోసం ఎన్నిశాసనాలు చేసినా ఎలాంటి యంత్రాంగాన్ని రూపొందించినా లవి ననిచేయజాలవని అయన అన్నారు.

రాజ్‌ఘాట్‌వద్ద ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేటిమధ్యాహ్నం రాజ్‌ఘాట్‌కు వెళ్లి, గాంధీజీ సమాధిపై పూలమాలలు వుంచారు. అక్కడినుంచితిరిగివెళ్లేలోపలనమాధి చుట్టూ తిరిగారు.

దక్షిణరాష్ట్రాలలో సాంద్ర వ్యవసాయకార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్‌లో పరిపంటకు 10 జిల్లాల ఎన్నిక

ఎర్నాకులం, ఫిబ్రవరి 2: అందుబాటులోవున్న సాధన సంపత్తిని వినియోగించుకొని, పంటలు బాగా పండే ప్రాంతాలలో సుశిక్షితులైన విస్తరణ సిబ్బందిని పెట్టుకొని వ్యవసాయోత్పత్తి రేటును పెంచవలసిన ఆవశ్యకతను గూర్చి కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ జి. ఆర్. కామత్ నేడు హెచ్చరిక చేశారు.

ఇక్కడ జరుగుతున్న దక్షిణ ప్రాంతీయ మహాసభలో మాట్లాడుతూ శ్రీ కామత్ ఇంకా ఇట్లా అన్నారు: "కరిఫ్ పంటలకు వరవతి, సిబ్బంది సరఫరాలు మొదలైన సౌకర్యాలను కల్పించడం విషయమై రాష్ట్ర ప్రభుత్వాలు తగు ఏర్పాట్లు చేసేయుకు వీలుగా నవీకరణ చర్యలు జరపడం విమిత్తము, ఎటువంటి శ్రద్ధను వహించాలో తేల్చే నిమిత్తము ఈ ప్రాంతీయ సమావేశాలు జరుగుతున్నాయి. వ్యవసాయోత్పత్తి అభివృద్ధిని సాధించేందుకుగాను ప్రతి రాష్ట్రము తన విభుక్త ధర్మాన్ని తాను పాలించవలసి వుంటుంది."

వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలనుగూర్చి చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. కేంద్ర ఆహారవ్యవసాయశాఖ సీనియర్ ఉద్యోగులుసమాచారశాఖ, సహకారశాఖ ఉద్యోగులు సీటిపారుదలలు, విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగులు, ప్రణాళికాసంఘంతాలూకువారు, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల తాలూకు సీటిపారుదలలు, వ్యవసాయ, సహకార శాఖ పెద్దఉద్యోగులు హాజరైనారు.

ఈ సదస్సులో దక్షిణరాష్ట్రాలలో ఏయే జిల్లాలలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని కొనసాగించవలసివుంటుందో నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు–తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, విజాగాపాటం, పరకాగుట్టు, కరీంనగర్, మహబూబ్‌నగర్‌జిల్లాలు.

అసరాలు, బొన్నులు:—అదిలాబాద్ అసరాలు, పురం జిల్లాలు.

తైలధాన్యాలు: కర్నూలు, చిత్తూరు, మహబూబ్‌నగర్, కృష్ణాజిల్లాలు.

ప్రత్తి: కృష్ణా, గుంటూరుజిల్లాలు.

ఇతర దక్షిణ రాష్ట్రాలలోగూడా ఇట్లా అయిరా పంటల సాంద్రవ్యవసాయానికి కొన్ని కొన్ని జిల్లాలు నిర్ణయించబడినాయి.

వరి: మద్రాసురాష్ట్రంలో ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాట్, తిరుచిరాపల్లి, తిరువెల్వేలి, కోయంబత్తూరు జిల్లాలు, కేరళలో ఎర్నాకులం, త్రిచూర్, కాలికోట్, త్రివేంద్రం, క్విలాన్, కొట్టాయం, కన్ననూర్‌జిల్లాలోను; మైసూరులో దక్షిణ కనరా జిల్లాలోను ఈ కార్యక్రమం అమలుజరపాలని అనుకున్నారు.

అపరాలు, పొన్నులు మద్రాసు రాష్ట్రంలో సేలం, కోయంబత్తూరు, దక్షిణ ఆర్కాట్, ఉత్తర ఆర్కాట్‌జిల్లాల్లోను; మైసూరు రాష్ట్రంలో గుల్బర్గా, ధార్వార్, బిజాపూర్, బళ్లారి, చిత్రదుర్గం జిల్లాల్లోను ఈ కార్యక్రమాన్ని అమలు జరపాలనుకున్నారు.

ప్రత్తి, తైలధాన్యాలకుగూడా ఇట్లాగే కొన్ని కొన్ని జిల్లాలను ఎన్నిక చేశారు.

మద్రాసురాష్ట్రం రాగులు, చోళం పంటల విషయమైగూడా సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని అమలుజరపేందుకై అంగీకరించింది.

రేపు ఈ నిర్ణయాలన్నై మంత్రుల స్థాయిలో చర్చలు జరుగుతాయి. ఈ చర్చలు కేంద్ర మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అధ్యక్షతను కొనసాగుతాయి.

స్వర్ణకారులకు సూక్ష్మమైన చిట్టాపద్ధతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: సువర్ణ నియమావళిలోని సర్టిఫికేట్ స్వర్ణకారులకు ఒక సూక్ష్మమైన చిట్టాపద్ధతిని ప్రవేశపెట్టారు. మోసగాళ్లనుదానికి, బాగుచేయటానికి,పద్దెట్టి వాత్తవేయటానికితీసుకున్న బంగారానికి, రిగిని యిచ్చివేసిన పనిని గూర్చి వారు చిట్టాలు వ్రాసుకోవాలి.

స్వర్ణకారులు ఈ చిట్టాలను ఇంగ్లీష్, హిందీ లేక ఏ ప్రాంతీయ భాషలోనైనా సరే వ్రాసుకోవచ్చును. వ్యాపారుల మాదిరిగా స్వర్ణకారులు అ లెక్కలను పరిమిత వ్యవధి కొకసారి అధికారులకు సమర్పించవలసినవసరం లేదు.

ఆదివాసుల అభివృద్ధి కార్యకలాపాలు

మహాజన పంచవర్ష ప్రణాళికనుగనిపిస్తైగా అమలు అయింది. దేశంలోని మూడు కోట్ల మంది ఆదివాసుల విద్య, ఆర్థికాభివృద్ధి వ్యాపారపాలన కోసం అప్పుడే చాలా ధనం ఖర్చుఅయింది కూడాను.

అదిలో చెదురు మదురుగా ఉన్న లెగల వారిని ఇప్పుడు జనుల ప్రజలనిపి, వరిపాలనా వ్యవస్థలను సన్నిహిత పరచటం జరిగింది. గతంలో పెట్టు లెగల వారికి భరుగు పొరుగు మైదానాలో ఉన్న వారితో దీటో ఎక్కడ విధమైన సంబంధం ఉండేది ఉన్నా, ఇప్పుడు శీఘ్రంగా పెద్ద పెట్టున లక్ష్య సంబంధం ఏర్పాటు చేయబడుతోంది. ఈనాడు తమ నివాస భూములలోనే, తమ సాంఘిక వ్యవస్థను గూర్చిన పరిజ్ఞానంగాని, దాని యందు గౌరవంగాని లేని కొత్త వారు ప్రవాహంగా వచ్చి పడుతూండటంవల్ల వారు తమ "స్వాతంత్ర్యాన్ని", "ఇంక్కృతిని" నిల్పుకోలేక పోతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనున్న 3 కోట్ల 50 లక్షల 80 వేల జనాభాలో 1 కోటి 30 లక్షల 40 వేల మంది జనం నిన్నటి జాతులు చెందినవారు. వ్యవసాయం, గనులు, పరిశ్రమలు, గూడెం ప్రాంతాలకు విస్తరిస్తూండటంవల్ల ఆ ఈ తెగలవారు తమ అదుపు తప్పిన పరిస్థితిని నిస్సహాయంగా చూస్తూ ఉండవలసి వస్తోంది. ఈ పరిస్థితి నరోధించే మార్గాలను అన్వేషించే లక్ష్యంతో ఇటీవల హైదరాబాదులోని మన్య జాతుల సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అధికారుల గోష్ఠి నొకటి నిర్వహించింది.

"జయటు వారికి" భూమిని బదిలీ చేయడం నిరోధించే శాసనాలు ఉన్నప్పటికీ, ఈనాడు నిన్న జాతుల వారు వేధింపుకు గురవుతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూములలో, ఇతరులు ఆక్రమించుకుని కాపు కాస్తున్నారు. పీ కృషి మార్గాలు నాగరిక పద్ధతులు నిర్మాణ లేకుండా అందరికీ అర్థమైనాయి. అదే విధంగా అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు మొదలైనవారు కూడా తాము చేసిన పనులు సంబంధించినంతవరకు వెళ్లడాయి, కొలతలు లేకుండా పని చేస్తారు. వీరి పనులకు లేదు కాలం లేదు.

నిన్న జాతుల వారిలోనే దోపిడి చేస్తున్నవారు, దోపిడికి గురి అవుతున్నవారు సమస్యలు నిర్మించలేకపోయారు. దోపిడి చేస్తున్నవారు, దోపిడికి గురి అవుతున్నవారు ఇరుగు పొరుగున ఉండి జీవితాలు నెట్టుకుంటున్నారు మాత్రంచేత దోపిడి తగ్గింది అంటానికి వేరు సమర్థనలేదు. స్వేచ్ఛగా కనిపించక పోయినా మన్య జాతుల వారిలో పర్వ బలహీనాలు క్రమేణా వృద్ధి చెందుతున్నాయన్న విషయం బయటపడుతోంది. వారి సమస్యల సంబంధ వాతావరణాలు, పట్టి వ్యాపారులకు వారికి మధ్య ఉన్నంత ప్రభావంగా లేక పోయినా, అంక్రమేణా పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితులలో బర్కమే పరిష్కార మార్గం కనిపిస్తోంది. తమకు తాము తమ అర్థాన్ని సాధించుకో గలిగేందుకు మన్య జాతుల వారికి తోడ్పడాలి. ఇందుకు రాజ్యాంగ సంబంధమైన ఏర్పాట్లు కూడా అవసరమైతే కావచ్చు. అయితే పరిస్థితుల సిద్ధాంతాన్ని అనుసరించి, దోపిడి పరిస్థితి సమాజాన్ని నష్టించేందుకే మొట్ట మొదటి చర్యగా రాజకీయ అధికారం గల వారిని హింసాయుత పద్ధతుల ద్వారా దింపి వేయవలసి ఉంటుంది. కాని, దీనికన్న అధికారం తమని సరిగా కొట్టి మంది చేతులో కేంద్రీకృతం అవుతుంది దృష్టి గాంధీజీ అభిప్రేక్షణ.

ఈ గోష్ఠిలో నిన్న జాతుల వారిని కొల్లగొట్టడాన్ని అంత మొందించేందుకు నిన్న వాళ్ళకున్న పద్ధతులను గూర్చి చర్చించక పోవటం సూచనగానే ఉంది. పరిపాలనాధికారులు రాజ్యాంగ పరిధిలోనున్న చర్యలు రూపొందించేందుకు ప్రయత్నించగా సాంఘిక శాస్త్రవేత్తలు వారికి శాయశక్తులా తోడ్పడ్డారు. మన్య ప్రాంతాల రైతు, మైదాన ప్రాంతాల రైతు సమస్యగా కొన్ని రకాల దోపిడిని ఎదుర్కోవలసి వస్తున్నందువల్ల వాటిని ప్రతిఘటించేందుకు వా రిరువురిని సమైక్య పరచే అవకాశాన్ని గూర్చి ఒక సందర్భంలో ప్రస్తావించటం జరిగింది కాని, గోష్ఠిలో పాల్గొన్న వారిలో చెప్పుకోదగిన మౌనం వహించటం ద్వారా అందుకు తమ అనుమతి తెలియజేశారు. విప్లవాత్మకమైన పద్ధతులను ఎవరూ మాత్రప్రాయంగానైనా కోరలేదు.

అయినప్పటికీ, దోపిడికి గురి అయిన నిన్న జాతుల వారిని బలపరచేందుకు ఇది ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది. వారు పటిష్టంగా ఉంటేనే, రాజ్యాంగ సంబంధమైన చర్యలలో వారిబలం ధృఢమౌతుంది. అంతే గాని సదుద్దేశ్యాలు కల ఉన్నతాధికారులు ఏదో కొన్ని సంస్కరణలు చేసినంత మాత్రం చేత కలిగే ప్రయోజన సీమీ ఉండదు. అది ఏదో దయ తలచి ఇచ్చిన స్వాతంత్ర్యంలాగ ఉండబడినాని, సంపాదించుకున్న స్వాతంత్ర్యం లాగ ఉండదు.

అలాంటి సమాజానికి అధికారం కట్టబెట్టి నట్లయితే, తన బలంతో తనకు విశ్వాసం లేక, అది స్వస్థ పరిస్థితి ఏర్పడినప్పుడల్లా ఇతరుల తోడ్పాటు కోరుతుంది. ఈ పరిస్థితులలో నిన్న జాతుంవారు, దోపిడిలేని నవ సమాజ నిర్మాణానికై అందిరితో కలసి పని చేయటంకంటే తమ ప్రాంతం తమకు ఉండి, ఇతరుల ప్రమేయం లేకుండా ఉంటే బాగుండునే, అంతగా తప్పనివారి అవుతే "జయటు వారికి" ద్విరీయ శ్రేణి పౌర సత్వం ఇవ్వవలసునని భావిస్తారు.

గోష్ఠి కొనసాగుతుండగా ఒక దశలో భక్తి జనకస్థితి వాతావరణం ఒకటి నిలవబడింది. నిన్న జాతుల వారికి రక్షణ కల్పించవలసిన అవసరత గూర్చి చర్చ జరుగుతోంది. ఈ రాష్ట్రాలకు చెందినవారు తమ సంక్షేమం కోసమే తప్ప, ఇతరుల శ్రేయస్సుకోసం పని చేయవచ్చునని, మన్య జాతేతరులు కూడా చేయగలిగితే అంతే అయినప్పుడు, మన్య జాతేతరులు మన్య జాతేతరులు కూడా చేయగలిగింది అంతే అయినప్పుడు, దేశంలో మన్య జాతుల వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చెయ్యాలనే ఈ వాదం అంటగట్టినట్లు ఒకరు పేర్కొన్నారు. గోష్ఠిలో పాల్గొన్న వారిలో చాలామంది ఈ వ్యాఖ్య ఆమోదించలేక పోయారు.

చాలా సంస్కరణలకు కావలసిన బలాన్ని సమకూర్చుకొనుటం ద్వారా లక్ష్యత సంపాదించుకొని సమాజానికి రాజ్యాంగ సంబంధమైన సంస్కరణలు వర్తింప చెయ్యటం వల్ల, నిర్మాణక్షర ఎక్కువ కావచ్చని ఒకరు సెలవిచ్చారు. దాని ఏర్పడుతుందని స్పష్టమవుతున్నది. దీనివలన చెయ్యకూడదు నీరి కూడా చెయ్యకూడదే ఉంది. ప్రజాస్వామ్యం అట్టడుగునుంచి ప్రారంభం కావాలి. దేశ ప్రజల జీవన విధానం మారుతున్నది. ఒక ఆర్థిక స్థాయిలో ఉన్నవారంతా ఇష్టం లేదు సాంస్కృతిక విభేదాలు విస్తరించి, నవ జీవనంకోసం సమష్టిగా కృషి చేస్తూ, దాని స్థాపనకోసం వారికి శాంతియుతంగా నచ్చచెప్పగలుగుతుంటే, నిరక్షరత నిర్మూలన సిద్ధిస్తుంది. లక్ష్యక, సాంఘిక అభివృద్ధి సమస్యలను ప్రోత్సహించడానికి ప్రయత్నించటం ద్వారానే, నిర్మితంగా ఉన్న ద్విజాతి సిద్ధాంతంవల్ల కలిగే ప్రమాదాలు తొలగించుకో గలుగుతాం.

(స్టేట్స్‌మన్ సౌజన్యంలో)

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్



హెన్రీ అనుకొన్నాడు...మనం మనుషులు ఎందుకు మన్మీ యుద్ధ ప్రవీణుణ్ణి కాకూడదూ అని.

తర్వాతి ప్రారంభించాడు.

బరువు 'రబ్బరు బొండము'ను బలంగా గుద్ది "చూసుకో నా తడాకా!", అన్నాడు.

'రబ్బరు బొండా' తిరిగి 'బాక్సర్' ముక్కుకు తన మజా చూపింది!

అదనపు శిస్తు చట్టంపై ఉద్యమానికి కారణం

శ్రీ తెన్నేటి వివరణ: రెవెన్యూమంత్రి ప్రకటన అంశాలు సరికావని జవాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 1: "ప్రభుత్వ ప్రచారమునకు మోసపోక ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే సత్యాగ్రహమును బలపర్చి విజయవంతం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయమే నిర్ణయించి ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రజా ఉద్యమానికి కారణం అదనపు శిస్తు చట్టం. ఈ చట్టం ప్రజలకు నష్టదాయకమైనది. ఈ చట్టం రద్దు కోసం ఉద్యమం జరిగిం

రక్షణ ఉత్పత్తులశాఖమంత్రి శ్రీ కె. రఘురామయ్య జనవరి 28-వ తేదీన సికింద్రాబాదులోని ప్రాగా టూల్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ తేల్కార్ ఆయనకు ఫ్యాక్టరీలోని వివిధభాగాలను చూపించారు.

పన్నుల ఎగవేత, విదేశీద్రవ్య నిబంధనల ఉల్లంఘనలు

అరికట్టేందుకు ప్రభుత్వ చర్యలు: కంపెనీల చట్టం గట్టిగా అమలుజరిపే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: వ్యక్తులు, వ్యాపార సంస్థలు జరిపే సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు, అట్టి వ్యక్తులు, వ్యాపార సంస్థలపై చర్య తీసుకోవడంలో ఆలస్యం జరుగకుండా చూచేందుకు గాను ప్రభుత్వము ముఖ్యమైన చర్య తీసుకున్నది.

ఆర్థికమంత్రిత్వ శాఖలో సమన్వయవిభాగం (యూనిట్)కు అధిపతిగా ఒక సీనియర్ పోలీసు అధికారిని నియమించనైనది. ఆర్థిక సంబంధమైన నేరాలన్నిటినీ, అనగా వ్యక్తులు, వ్యాపారసంస్థలచే విదేశీద్రవ్య నిబంధనల ఉల్లంఘన, పన్నుల ఎగవేత, తదితర లోపాయికారీ వ్యవహారాన్నిటిని ఏకంచేసి, ఋజువుకు వీలైటట్లు రాబట్టి సమగ్రమైన కేసును రుజువుచేయడం ఈ యూనిట్‌పని. ఆర్థిక సంబంధమైన నేరాలలో సర్వత్ర శీఘ్రంగా జరిగేందుకు ఈ యూనిట్ తోడ్పడుతుంది.

ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన చర్యలు, కొత్తగా ఏర్పాటుచేయబడిన 'కంపెనీ లా బోర్డు' వారు మోసాలను అరికట్టే కార్యకలాపాలను మరింతగట్టిగా అమలు జరిపేందుకు చర్యలు తీసుకుంటారు.

కంపెనీలరంగంలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలను తుడిచిపెట్టేందుకు కంపెనీలా బోర్డు మాజీఛైర్మన్ సమగ్రమైన చర్యలు తీసుకుంటారని తెలుస్తున్నది. కంపెనీ చట్టము గట్టిగా అమలు జరుపబడుతుందని తెలుస్తున్నది. కుంపెనీ చట్టం నిబంధనల ఉల్లంఘన కేసులో చిక్కుకున్న వ్యాపారస్థుడు ఎంతపెద్దది అయితే, తప్పుచేసినవారిని శిక్షించేందుకు అంత ఎక్కువగా కృషిచేయడం జరుగుతుందని, చిన్నసంస్థలపై చర్య తీసుకోవడానికి బదులుగా తప్పుచేసినవాడే శిక్షించబడుతుందని తెలుస్తోంది.

కుదప పట్టాభిరామయ్య

కాకినాడ, జనవరి 28: గత శనివారం ఉదయం తూ॥ గో॥ జిల్లాబోర్డు మాజీ సభ్యులు, కాంగ్రేసు నాయకులు అయిన "శ్రీ కుదప పట్టాభిరామయ్య"గారి షష్టిపూర్తి మహోత్సవము పామర్రు గ్రామములో వారి స్వగృహమందు బంధుమిత్రుల సమక్షమున వైభవముగా జరుపబడినది. (వ్య. వి.)

సి. పి. డబ్ల్యు. డి., నాగపూరు

నిజామాబాదీర్మ సెంట్రల్ వేర్‌హౌస్ (4000 టన్నుల కెపాసిటీగల) నిర్మాణము కై ఎక్స్‌పర్ట్ ఇంజినీరు, నాగపూరు సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పబ్లిక్ హెల్త్, నాగపూరు వారు సీలుచేయబడిన కవరులో తేది 14-2-64 వరకు సరళ సెంట్రల్ పిలిచియున్నారు. ఎస్టిమేటు విలువ రు. 2,72,600/- బెయిలుపైకము రు. 15/- (తిరిగి ఇవ్వబడును) ఇతర వివరము తేది 26-10-63 గెజెట్ ఆఫ్ ఇండియా నందు కలదు. DA-XI (1742)/63

KAP AUTO-PARTS

భద్రతకై మీ స్థిరమైన మిత్రము

ఒక స్టెయిన్ లెస్ స్టీల

ఐస్-క్రీమ్ చెంచా

పెద్ద ప్యాకెట్

డెట్

కొన్నప్పుడల్లా

మీరు స్ట్రీరిగాబొంద గోరే బహుమానం... మీరు నిజంగా గర్వింపదగిన ఉత్తమ... డెట్ పెట్ల ఈ రెండూ మీ సొమ్ము, డెట్, అద్భుతమైన సింథెటిక్ డిటర్జెంట్, డెట్ పెద్ద ప్యాకెట్ వేరే కొనండి!

త్వరపడండి! సరకు పరిమితముగా వున్నది!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

Shilpi SOM 10 TEL

వెటర్నరీ విజ్ఞానం

ప్రాంతీయ పరిశోధన కేంద్రాల అవసరత

త్రివేండ్రం, ఫిబ్రవరి 1: అఖిలభారతవెటర్నరీ మహోపదేశకులు కేంద్రప్రభుత్వాన్ని ప్రాంతీయ వెటర్నరీ విజ్ఞానశాస్త్ర పరిశోధన కేంద్రాలను స్థాపించవలసిందిగా కోరారు. కేంద్ర పరిశోధన పరిషత్తు ఒక్కటీస్థాపించే కాలదన్నారు.

ఈ మహోపదేశకులు నిన్నటితో ముగిసాయి. ప్రయోగనైపుణ్యము శిక్షణ చికిత్స చాలా ప్రధానం గనుక 'నాల్గవ ప్రణాళికలో ఇందుకు సంబంధించి కేంద్ర పరిశోధనా పరిషత్తులో ఒక విభాగాన్ని ఏర్పాటుచేయవలసిందిగా వీరు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అఖిలభారతస్థాయిలో వెటర్నరీ సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలనిగూడా వీరు కోరారు.

కార్పరేషన్ ఉద్యోగుల ఇబ్బందులు

కమిషనర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 1: మునిసిపల్ మహాకార మజ్దూర్ యూనియన్‌కు చెందిన కార్పరేషన్ ఉద్యోగులు శ్రీ టి. గోవిందసింగ్ నాయకత్వాన వినాదాలతో ఊరేగింపుగా కార్పరేషన్‌కు చేరి కమిషనర్‌కు ఒక విజ్ఞప్తిని అందజేసియున్నారు. ఉద్యోగుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.

సైన్సు మ్యూజియం

ప్రదేశ్ విజ్ఞానశాస్త్ర అకాడమీ ఆలోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విజ్ఞానశాస్త్ర అకాడమీ ఆధ్వర్యంలో "సైన్సు మ్యూజియం" నెలకొల్పుదలచిన ట్లు సదస్యులకు కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త నేడు వెల్లడించారు.

ఈ మ్యూజియం స్థాపనకు అంతర్జాతీయ సంస్థలేగాక భారత విజ్ఞానశాస్త్ర పరిశోధన మండలిగూడా సహాయం చేయ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర సైన్సు అకాడమీ వివిధశాస్త్రీయ గ్రంథాలను ప్రకటించదానికి నిశ్చయించిందనీ, వివిధ పరిశోధన సంస్థలు ప్రకటించే పుస్తకాలను, పిలిచ్చుటను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేయడానికిగూడా ఆలోచన జరుగుతున్నదనీ ఆయన చెప్పారు.

సారాపార ప్రదర్శన మందిరం ప్రారంభోత్సవం సందర్భంలో ఆయన మాట్లాడారు.

ఉక్కుపై కంట్రోలు తొలగింపు

ఈ నెలాఖరులోగా ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 1: ఉక్కుపై కంట్రోలును తొలగించే విషయమై కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఈ నెలాఖరులోగా ప్రకటిస్తుందని ఉక్కు, గనులమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రకటించినవెంటనే ప్రభుత్వనిర్ణయము అమలు జరుపబడుతుందన్నారు.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడంలో సహాయపడేందుకు చాలాదేశాలు శ్రద్ధ చూపాయనీ, బొకారో ఉక్కు కర్మాగారం తప్పకుండా నెలకొల్పబడుతుందని తమ విశ్వాసమని శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

దేశంలో దుక్కఇనుము కొరతను తీర్చేందుకు నీలుగా, దుర్గాపూర్, భిలై ఉక్కు కర్మాగారాలలో దుక్కఇనుమును ఉత్పత్తి చేయడానికి గాను అదనంగా "కొలిములు" నెలకొల్పే ఏర్పాట్లు జరుగుతున్నవన్నారు. ప్రైవేటు రంగంలోని దుక్కఇనుము కర్మాగారాలు ఉత్పత్తి స్వామతను లక్ష టన్నులనుండి 3 లక్షల టన్నులకు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించినదన్నారు.

తెలంగాణాలో ఉత్తమ గ్రామం

హైదరాబాద్, జనవరి 31: వికారాబాద్ పంచాయతీ సమితిలోని కేరెల్లి గ్రామాన్ని 1962-63 సంవత్సరానికి తెలంగాణాప్రాంతములో ఉత్తమగ్రామంగా నిర్ణయించారు.

నిన్న ఆ గ్రామంలో జరిగిన ప్రత్యేకోత్సవములో ప్రణాళికలమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి రాష్ట్ర ప్రభుత్వముతరపున రు 15 వేలకు చెక్కును గ్రామ పంచాయతీకి అందజేశారు.

ప్రణాళికలమంత్రి జనవరి 30 వ తేదీన ధరూర్ నగర్‌లో 'లక్ష్మీనగర్ లంబాడీకాలనీ'కి ప్రారంభోత్సవము జరిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఒక్కొక్క ఇంటికి రు 750 ఖర్చుతో 33 ఇళ్లను నిర్మించారు. పంచాయతీసమితి బావిని త్రవ్వించి రోడ్డును నిర్మించారు. ఈ కాలనీకు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయి పేరుపెట్టారు.

కాలనీవద్ద లంబాడీలు సాంప్రదాయసిద్ధంగా మంత్రికి స్వాగతము చెప్పారు. శ్రీ ఎస్. చెన్నారెడ్డి మాట్లాడారు. పరిషత్ అధ్యక్షుడు శ్రీ బాజ్ రెడ్డి వుత్సవానికి అధ్యక్షత వహించారు.

ప్రారంభములో సమితి అధ్యక్షుడు శ్రీ వీరమల్లప్ప స్వాగతము చెప్పారు.

నెహ్రూపై శ్రీలంక సెనెటర్ అవాకులు

కమ్యూనిస్టుపార్టీ పత్రిక విమర్శ

కొలంబో, ఫిబ్రవరి 1: శ్రీలంక వారం సెనెటర్ సెనెట్ సభ్యుడు శ్రీ పర్సా నెహ్రూపై అవాకులు చెవాకులు మాట్లాడినందుకు సింహళ కమ్యూనిస్టుపార్టీ అధికార వార్తాపత్రిక పార్లర్డ్ విశదంగా విమర్శించింది. శ్రీ పర్సా నే ప్రభుత్వపార్టీకి చెందిన సభ్యుడు. "అసలు ఆతను ఒటుకంటే ప్రసంగం చేసినదం విచారకరం; ఆ ప్రసంగాన్ని ప్రతిపక్షం చేసినట్లుగా, ప్రభుత్వంకూడా నిర్వ్యర్థంగా ఖండించడం మరి ఘోరం" సింహళ భారతీయ సమస్య ఇంకా అపరిష్కృతంగా ఉన్నంత మాత్రాన, లేనిపోనిభయం పెంచుకుని విరోధాలను తొలగించుకున్నవారుకూడా ప్రసంగ వ్యవహారాలను గురించి తప్పుడుగా మాట్లాడుతారా? శ్రీ పర్సా నే ప్రసంగాన్నిబట్టి తెలుసుకోనట్లు, నిస్సారమైన భారత వ్యతిరేకత అనేవుపాదిపై విదేశాంగ విధానాన్ని నిర్మించలేరు" అని ఈ పత్రిక వ్రాసింది.

టిటోకు నెహ్రూ లేఖ

బెల్గ్రేడ్, ఫిబ్రవరి 1: భారత విదేశాంగ శాఖలో ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ యుగోస్లావ్ విదేశాంగమంత్రి శ్రీ కొకాపాపాకిక్‌ను నేడు కలుసుకొన్నారు. అధ్యక్షుడు టిటోకు ఈయన శ్రీ నెహ్రూమంచి ఒక సందేశం తీసుకొని వచ్చారు.

తటస్థ రాజ్యాల రెండవ అధినాయక మహాసభకు చెయ్యబోయే సన్నాహాలు గురించి, అంతర్జాతీయ సంబంధాలు గురించి శ్రీ దినేష్‌సింగ్ నేడు యుగోస్లావ్ విదేశాంగశాఖ అధికారులతో సంభాషించారు.

పి. ఎస్. పి. తో సోషలిస్టుపార్టీ విలీనం

లోహియా ప్రతిపాదనకు శివస్పందన

బెంగుళూరు, ఫిబ్రవరి 1: ప్రజా సోషలిస్టుపార్టీతో సోషలిస్టుపార్టీ విలీనానికి డా. లోహియా ప్రతిపాదించినందుకు మైసూరు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. శివప్ప తమహర్షాన్ని వెల్లడించారు.

ఈరెండు పార్టీల మధ్యనే ఇది తగిన సమయమని, సూచనయిందాటితే కమ్యూనిస్టులాంటి ప్రజాస్వామ్య వ్యతిరేకశక్తులు సామ్యవాద నినాదానికి సవాళ్లు ఉత్పన్నం చేస్తాయి అని శివప్ప అభిప్రాయపడ్డారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఇప్పుడు ప్రజాస్వామ్య సామ్యవాదం ఒక రూపానికి రావచ్చు. ప్రియులు జయప్రకాశ్ నారాయణ్, అశోకమెహతా, లోహియాగార్లు ఎక్కడైనా ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని విజయవంతం చేయాలి.

సోషలిస్టులందరూ ఏకమవ్వాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కోరారు. సామ్యవాదాన్ని అమలు జరుపడంలో కాంగ్రెసు నిజాయితీలో కృషి చేస్తున్నదని ప్రజలు నిశ్చయించలేదు. కాంగ్రెసు నిజాయితీ చేసా॥ జి॥ 10 సంవత్సరాలు ప్రజలను మభ్యపరిచి పట్టిస్తున్నది. శ్రీ కామరాజ్ విజ్ఞప్తి-కాంగ్రెసు అధికారాన్ని పరిరక్షించుకోవాలం చేస్తేనేయుగాక ఎన్నికల ముందునేసే ఒక కుతంత్రము. కాని కాంగ్రెసు నేడు "కాంగ్రెసు సామ్యవాద"మను మార్చుబడి మొరార్జీ దేశాయ్, ఎస్. కె. పాటిల్‌వంటి సుపరిచితులకు అవకాశం ఇస్తున్నదని తప్పుకుంటారు. అప్పుడు సామ్యవాదాన్ని ప్రవేశపెట్టేందుకు కాంగ్రెసు నిజాయితీలో ప్రయత్నిస్తున్నదని ప్రజలు విశ్వసిస్తారు. ప్రధాని నెహ్రూ అక్కడవుండగానే నిజమైన సామ్యవాదాన్ని దేశములో ప్రవేశపెట్టాలి. లేకపోతే ఆ తరువాత అది జరుగదు."

రాజ్యాంగం 17 వ సవరణ బిల్లుపై ప్రజాఉద్యమం

స్వతంత్రపార్టీ మహాసభలో శ్రీ రంగా విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 1: జాతి అంతరాత్మను ప్రబోధించి, శక్తివంతం చేసేందుకు, "రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా" తాము తలపెట్టిన "నేరం" ఎంత పెద్దదో గుర్తించ నజపిందిగా ప్రధాని శ్రీ నెహ్రూకు, కాంగ్రెసు ప్రభుత్వానికి జరుగబోవు చెప్పేందుకు, పిటిషన్లు పెట్టి ఉద్యమం పాల్గొనవలసిన బాధ్యత తమపార్టీ పంచాయతీలకు లభించిన శ్రీ ఎన్. జి. రంగా ఇక్కడ సోమవారం స్వతంత్రపార్టీ శాసనసభ్యులకు మరియు మహాసభకు అధ్యక్షత వహిస్తూ తెల్పారు.

రాజ్యాంగానికి ప్రభుత్వం తలపెట్టిన 17 వ సవరణ విషయం ప్రస్తావించి ఆయన ఈ అభిప్రాయం వ్యక్తపరిచారు.

శ్రీ రంగా తన ప్రసంగం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "ఈ బిల్లుపై ప్రతిపక్షం దాని సభ్యులు, సోషలిస్టు పార్టీలు కూడా నిశ్శబ్దంగా ఉన్నారు. తెల్పడానికి నిశ్శబ్దం అనేది ఒక్కటే మార్గం. అందువల్ల ఈ ప్రభుత్వాన్ని ప్రజల అంతరాత్మకుండు నివారణకు పెట్టే నిమిత్తం ఇప్పటికన మేము పట్టనట్టుగా ఏ చర్యలు తీసుకున్నా, మాకు అంగీకారమేనని తోటి ప్రతిపక్షాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ చట్టము ఉద్యోగులకు, లేదా పబ్లిక్ సంస్థలకు మాత్రమే పరిమితం అనుకోకండి. ఈ చట్టము ప్రజలందరికీ, ఈ దేశపౌరులందరికీ వర్తించేటట్లు సవరించవలసిందిగా నేను కోరుతున్నాను. ఇది మన కనీస కోరిక."

ప్రత్యేకశాసనమీద సామ్యవాదం ప్రభావాన్ని వివరిస్తూ శ్రీ రంగా ఇలా అన్నారు: "కోట్లాది స్వయంవృత్తిదారులైన రైతులు, చేతివృత్తివారల ఆర్థికస్థితిని, రెండు శతాబ్దాలుగా పరిశ్రమలపోటీని, పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం నిధులను అక్రమ వ్యాపార పరులను పట్టుకుని వేలాయి. వారు మనకు శత్రువులు గందరగోళం, నెర్పదనుపాకం ఉన్నాయి.

"ఉత్తమోత్తమమైన సామర్థ్యం పాదించేందుకు, కష్టపడి పనిచేసేందుకు, తనకు ఉన్న సాధన సంపత్తిని యావత్తు వినియోగించి, గరిష్ఠ ఉత్పత్తిని సాధించేందుకు మానవుడు కనిపెట్టిన ప్రోత్సాహాలు నన్నిటినీ వారు తమ సాంతవ్యర్థులో పెంచుకోవలసియున్నారు. ఈ ఆర్థిక వ్యవస్థ కుటుంబ సభ్యులంటి పరిపాలకులు, కృషి పరిశ్రమలు చుట్టుకుంటుంది.

"ఇదంతా వ్యర్థదారులైన మన రైతులు మార్కెట్టులోనూ, వారి పారిశ్రామిక వ్యవస్థలోనూగల సంబంధాలలో న్యాయం జరుగకోయేందుకు వారిమీ చిరకాల విధానాన్ని రూపొందించారు. స్థానిక సేవలతో పాటే చేసి, పనిని జరుపుకో ఉంచేందుకు, సహకార సంఘం అభివృద్ధి పరచాలి. అధునిక పరికరాలను అమర్చి వేయాలి. గాంధీజీలో సమాజం ఇలా గే వుండాలి. జాతీయప్రణాళిక ఏర్పడినపుడే అభివృద్ధియకరంగా ఉండాలి అంటే, వ్యవసాయదారుల రక్షణ, అభివృద్ధి, సౌభాగ్యాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అంగీకరించారు. దాని కాంగ్రెసు ప్రభుత్వం ప్రణాళికలు సరిగ్గా జరిగి ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి.

"మనం గాంధీజీ సూత్రాలు అంగీకరించాం. మన పథకాలలో స్వయంవృత్తిదారులు రంగాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. మీరే ఈ బాధ్యత స్వయంవృత్తిదారులు మంత్రాలు అని అంటున్నారు."

సర్వత్ర నియంత్రణం ఉత్పత్తులు గల 60 లక్షలమంది స్వర్ణకారులకు సంప్రదాయ సిద్ధమైన స్వయంవృత్తి ద్వారా వీర్పడిన జీవనోపాధి పోయిందని శ్రీ రంగా అన్నారు. భువనేశ్వర్ కాంగ్రెస్ ఇప్పుడు జాతీయీకరణను సామ్యవాదానికి సమానార్థం అంటుంది "కైన్ స్కిల్లర్" అన్నట్లుంది కదా! ఏ విధంగా ఏ పరిశ్రమకు పిటిలో ఏ విధాన్ని నిర్ణయించినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదన్నారు.

బ్రిటిష్ పెట్టుబడులు

సర్‌పాల్ గోర్ వ్యాఖ్య

ముంబయి, ఫిబ్రవరి 1: భారత్ విదేశీపెట్టుబడిదారులకు సరిమైన షరతులను అంగీకరించే విధాన్ని నిలబెట్టుకున్నంత వరకు బ్రిటిష్ వారు భారత్‌లోతప్పక మరికొంత పెట్టుబడిని పెట్టి, భారత పారిశ్రామికాభివృద్ధికి సాయపడగోరారని బ్రిటిష్ హైకమీషనర్ సర్‌పాల్ గోర్‌బూత్ నేడిక్కడ వెల్లడి చేశారు.

పత్రికాగోష్ఠి జరుపుతూ ఆయన తృతీయ ప్రణాళికాకాలంలో బ్రిటిష్‌వారల్ పెట్టిన అర్థిక సహాయం రు. 166 కోట్లు అని తెల్పారు. బ్రిటిష్ వారల్ పెట్టిన ఆయుధ సహాయం చాలా పరిమితమైన ఆయుధాల రూపంలో ఉన్నదని ఆయన చెప్పారు.

ఉదయం ఆయన మీనాక్షీ దేవాలయాన్ని సందర్శించారు. అది ఒక అపూర్వమైన అనుభవం అని ఆయన పేర్కొన్నారు.

భారత దేశాలయాలపునరుద్ధరణకు బ్రిటిష్ ప్రభుత్వం సహాయపడుతుందా అని ప్రశ్నించగా ఆయన బ్రిటిష్ ఆదుకోవలసిన సామ్యము ఉన్నదని అందుకుగాను సిద్ధమని జవాబిచ్చారు.

బ్రిటిష్, భారతదేశాల సంబంధాలు అత్యుత్తమంగా ఉన్నాయని సర్‌పాల్ అన్నారు.

బెంగుళూరు, ఫిబ్రవరి 1: మైసూరు ప్రభుత్వము నిర్వహించిన రాఫిల్‌లో రు 10 లక్షలు రాష్ట్రప్రభుత్వానికి మిగిలింది. ఒకకోటి రూపాయల పరిమితి నిర్ణయించే ఇత్తడిపాత్రలు, ఫ్రిజ్‌లు, స్కూటర్లు, మోటార్ సైకిళ్లు, టి.వి.-రిసీవర్లు, రేడియోలు, ట్రాన్సిస్టర్లు వగైరా రాఫిల్‌లో గెలుపొందినవారికి బహుమతులు ఇవ్వబడ్డాయి.

VIJAYA PUBLICITY

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703